సాగర్ బోర్ వెల్స్
సరసమైన ధరలకు మీరు మెచ్చే విధంగా మీ నీటి అవసరాలు తీర్చేందుకు బోర్లు వేయబడును.
సంప్రదించండి: సాగర్ బోర్ వెల్స్
గౌతం బుద్ధా రోడ్, మంగళగిరి
బ్రాంచి ఆఫీస్: గుంటూరు,విజయవాడ
ఫోన్ :7981075683, 9652246869

రాజధాని వార్తలు
RAJADHANI VARTALU

For ads Call @ 9985253306,9440662699

We urge permanent Ceasefile in Gaza & recognize Palastine as sovereign independent state

- Hussain Khan

అమరావతి, సంపుటి : 8 సంచిక : 42 పేజీలు : 4
Amaravati, Vol: 8, Issue: 45, Pages: 4
ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక వెల : రూ. 2.00
Andhra Pradesh CAPITAL's First Telugu Weekly Price: Rs. 2.00
సోమవారం 27 నవంబర్- ఆదివారం 03, డిసెంబర్ -2023
Mon 27th Nov - Sun03, Dec-2023
9440662699 rajadhanivartalu X rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2015/66622 స్థాపితం :2015

# అమ్మకానికి-హిందూ కాలేజీ భూములు...

**రాజధాని వార్తలు, అమరావతి:** బందరులోని 'ది హిందూ కాలేజీ' ఆర్థిక ఇబ్బందులను అధిగమించేందుకు భూములను అమ్మకానికి పెట్టింది. ఎయిడెడ్ విద్యాసంస్థల చట్టంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన మార్పుల కారణంగా కాలేజీ ఆర్థికంగా కుంటుపడిందని యాజమాన్యం ఆరోపిస్తోంది. ప్రభుత్వ సహకారం, మరికొంత విద్యార్థుల నుంచి వసూలయ్యే ఫీజులతో ఎయిడెడ్ విద్యాసంస్థలు నడుస్తుంటాయి.ఏపీ ప్రభుత్వం 2021లో చేసిన చట్ట సవరణ ప్రకారం ఎయిడెడ్ విద్యాసంస్థలను ప్రభుత్వంలో విలీనం చేయాలని, ఆయా సంస్థలకు చెందిన భూములు సహా ఆస్తులన్నీ ప్రభుత్వ సొంతం అవుతాయని ప్రభుత్వం పేర్కొంది. అదే సమయంలో ప్రభుత్వంలో విలీనం చేసేందుకు అంగీకరించని విద్యాసంస్థల యాజమాన్యాలకు ఇకపై ప్రభుత్వం నుంచి ఎయిడ్ అందించబోమని, ప్రైవేటు విద్యాసంస్థల మాదిరిగా కొనసాగించుకోవచ్చని తేల్చింది.

ప్రభుత్వం ఇచ్చిన ఆప్షన్లలో మచిలీపట్నం హిందూ కాలేజ్ యాజమాన్యం రెండో దానిని ఎంచుకుంది. దాంతో ప్రభుత్వ సాయం నిలిచిపోయింది. సిబ్బంది వేతనాలు, కాలేజీ నిర్వహణ ఖర్చుల భారం కూడా పాలకమండలి మీద పడింది. ఎయిడెడ్ కాలేజీగా ఉన్న నాటి నుంచే ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని, ఫీజులను భారీగా పెంచేందుకు అవకాశం లేకపోవడంతో ఆదాయం తగ్గిపోయిందని యాజమాన్యం చెబుతోంది.

ప్రస్తుతం 'ది హిందూ కాలేజ్"కు సంబంధించిన వివిధ సంస్థల్లో సుమారు 2,000 మంది విద్యార్థులు ఉన్నారు. అందులో అత్యధికులు ఇంజినీరింగ్ కాలేజీలో చదువుతున్నారు. ఇంజినీరింగ్ కాలేజీ నిర్వహణ భారం పెరిగిపోవడంతో సిబ్బంది వేతనాలకు ఇబ్బందిగా మారింది. జీతాల కోసం ఇంజినీరింగ్ కాలేజీ సిబ్బంది అనేక సార్లు ఆందోళనలు చేసి చివరకు కోర్టులను ఆశ్రయించే వరకు వ్యవహారం వెళ్లింది. ఎయిడెడ్ సంస్థగా ఉన్నంత కాలం సిబ్బంది వేతనాలు ప్రభుత్వం నుంచి వచ్చేవి. ఫీజుల రూపంలో వచ్చిన డబ్బు కాలేజీ నిర్వహణకు సరిపోయేది. విద్యాసంస్థ ప్రారంభమైన తొలినాళ్లలో దాతలు ఇచ్చిన భూముల ద్వారా మరి కొంత ఆదాయం వచ్చేది. ప్రభుత్వం నుంచి వచ్చే సహాయం నిలిచిపోవడంతో ఫీజుల రాబడితోనే కాలేజీని నిర్వహించడం భారంగా మారిదని




యాజమాన్యం చెబుతోంది. దీంతో 'ది హిందూ కాలేజ్' పేరుతో మచిలీపట్నం సమీపంలోని పోతేపల్లి పరిధిలో ఉన్న14.95 ఎకరాల భూమిని అమ్మకానికి పెట్టారు. మార్కెట్ విలువ ప్రకారం వాటి విలువ రూ. 25 కోట్లు ఉ ఒటుందని అంచనా.

"ది హిందూ కాలేజ్" విద్యాసంస్థల పరిధిలో ఇంజినీరింగ్, లా కాలేజీ మినహా మిగిలిన ఇంటర్, డిగ్రీ, పీజీ కాలేజీలన్నీ ఎయిడెడ్ సంస్థలుగా ఉన్న కాలంలో బాగానే సాగాయి. కానీ రెండేళ్ల క్రితం ఎయిడెడ్ సిబ్బందిని ప్రభుత్వానికి బదలాయించి, కాలేజీలను ప్రైవేటుగా మార్చేసినప్పటి నుంచి సమస్యలు పెరిగాయని నిర్వాహకులు చెబుతున్నారు. ఒకప్పుడు ఇంజినీరింగ్ కాలేజీ కళకళలాడేది. కానీ మెకానికల్, సివిల్ వంటి కోర్సులకు ఆదరణ తగ్గిపోయింది. కంప్యూటర్ కోర్సులకు మాత్రమే విద్యార్థులు ఆసక్తి చూపుతుండటంతో ఇతర బ్రాంచీల నిర్వహణ భారంగా మారింది. జీతాల్లేకపోవడంతో కొందరు సిబ్బంది వెళ్లిపోయారు. మిగిలిన వారికి జీతాలు చెల్లించలేని దుస్థితి. హిందూ విద్యాసంస్థలను మరింత విస్తరించేందుకు ఆ భూములు ఉ పయోగపడతాయి. కానీ, సిబ్బంది వేతనాలు చెల్లించాలంటే మరో దారి లేదని వారు చెబుతున్నారు. హిందూ కాలేజీ మాత్రమే కాకుండా ఆంధ్రా నేషనల్ కాలేజీ వంటి విద్యాసంస్థలకు వందల ఎకరాలు ఉన్నప్పటికీ నిర్వహణ అస్తవ్యస్తంగా మారుతోందనిస్థానిక విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు "ఇంజనీరింగ్ కాలేజీలో ప్రవేశాలు తగ్గిపోయి, ఒకప్పుడు 500 మంది వరకు ఉన్న విద్యార్థుల సంఖ్య ప్రస్తుతం 240కి పడిపోయింది. కాలేజీ నిర్వహణ భారంగా మారడానికి ఇది కూడా ఒక కారణం. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు లేవు. ప్రభుత్వం నుంచి విడుదలైన వెంటనే తల్లుల ఖాతాల్లో వాటిని జమ చేస్తున్నాం" అని వివరించింది.


**160 ఏళ్ల చరిత్ర** – ఆంధ్రప్రదేశ్‌లో ఒకనాటి ప్రముఖ విద్యాకేంద్రాల్లో మచిలీపట్నం ఒకటి. సముద్రతీర ప్రాంతం కావడంతో బ్రిటిష్ పాలకుల వ్యాపార కార్యకలాపాలకు కూడా కేంద్రంగా ఉండేది. బ్రిటిష్ పాలనా కాలంలో మచిలీపట్నం ఎన్నో విద్యాసంస్థలను స్థాపించింది. వాటిలో 'ది హిందూ కాలేజ్' ఒకటి. హిందువుల విద్య కోసమంటూ దాతల సహకారంతో ఓ విద్యాసంస్థ ఏర్పాటు చేయాలని భావించారు. అలా 1856 జనవరి 1న హిందూ విద్యాసంస్థ ప్రారంభమైంది. 1863లో హిందూ హైస్కూల్ భవనాన్ని నిర్మించారు.

**నాడు అది మద్రాస్ యూనివర్సిటీకి అనుబంధంగా ఉండేది.**

తర్వాత 1928లో హైస్కూల్ నుంచి కాలేజీగా మారింది. అప్పటి నుంచి హిందూ కాలేజీగా కొనసాగుతోంది. ఆ తర్వాత హిందూ కాలేజీ బాగా విస్తరించింది. వివిధ రకాల కోర్సులు మొదలయ్యాయి. ప్రస్తుతం ఇంటర్ నుంచి పీజీ వరకు అనేక కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఎయిడెడ్ విద్యాసంస్థగా ప్రభుత్వ సహాయంతో నడిచిన కాలేజీ కావడం వల్ల తక్కువ ఫీజులతో అత్యధికులు చదువుకునేవారు. ఇక్కడ చదువుకుని ఎందరో విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరారు. ప్రముఖ రచయిత విశ్వనాథ సత్యనారాయణ హిందూ కాలేజీలో పని చేశారు. చల్లపల్లి జమీందారు అంకినీడు, దివాకర్ల వేంకటావధాని, అమెరికాలో ప్రొఫెసర్‌గా పేరు తెచ్చుకున్న వేమూరి వేంకటేశ్వరరావు, మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు వంటి వారు ఈ కాలేజీలోనే చదివారు.

## సాగు విస్తీర్ణంపై అధికారుల అజమాయిషీ...

- కూరగాయల సాగు విస్తీర్ణంపై అధికారుల అజమాయిషీ ఉండాలి





**రాజధాని వార్తలు, కుందేరు**: నిన్న మొన్నటి వరకు అధః పాతాళంలో వున్న టమాటా ధర, ఇప్పుడు ఆకాశాన్నంటింది. 2022 చివరలో టమాటా పండించిన రైతు కళ్ళల్లో కన్నీరు నింపిన టమాట ధర ఇప్పుడు వాడకం దారులకు చుక్కలు చూపిస్తోంది. ఆనాడలా, ఈనాడిలా ధరల్లో వ్యత్యాసం కొనసాగుతూ, అటు పండించేవారిని, ఇటు వాడకందారులను అల్లాడించటానికి కారణాలేమిటి? ఈ దుర్భర స్థితి నుంచి రైతు, వాడకందారు బయటపడే మార్గాలు లేవా? ఆ దిశగా ఆలోచనలు జరగవా? అందుకవసరమైన చర్యలు అధికారులు తీసుకోలేరా?

ప్రస్తుతం కిలో టమాటా ధర 150 రూపాయలు దాటిందని మీడియా కోడై కూస్తోంది.పదిరోజుల నుంచి ధర క్రమక్రమంగా పెరుగుతూ సాగుదారులకు ఆశలు రేపుతున్న మాట వాస్తవం. ఈ పెరుగుదల ఆదాయం మొత్తం రైతు ఖాతాలకే జమవుతుందనుకుంటే పొరపాటే! ఆ పెరుగుదలలో 60 శాతం వరకూ వ్యాపారస్తులు, దళారుల చేతుల్లోకి చేరిపోయి, రైతుకు ఆనందం మిగలనీయకుండా, వాడాకందారుకు మోయలేనంత భారమై కూర్చుంటుంది. ధరల్లో హెచ్చుతగ్గులుండటం అరుదు. 2022న నాటి సంఘటన ఒకటి వివరించక తప్పదు. కర్నూలు జిల్లా పత్తికొండకు చెందిన రైతు చిన్నరంగస్వామి నవంబరు 15వ తేదీన 15 గంపలు టమాటాలు మార్కెట్‌కి తెచ్చాడు. ఒకో గంపలో సుమారు 15 కిలోలుంటాయి. ఆ గంపలను మార్కెట్‌కు చేర్చినందుకు ఆటోకు 300 రూపాయలు చెల్లించాలి. ఆ సరుకు మార్కెట్‌లో అమ్మితే కమీషన్ పోను ఆ రైతు చేతికి అందింది ఒక్క 202 రూపాయలు మాత్రమే. ఆటోవాలా కిరాయి కూడా రాలేదు. 100 రూపాయలు స్వంత డబ్బు ఇవ్వవలసి వచ్చింది. ఈ సంఘటన ఆ రోజున రాష్ట్ర వ్యాపితంగా కోడైకూసింది. అధికారులకు మాత్రం చీమ కుట్టినట్లు కూడా లేదు. ధర తక్కువగా వుందని సాధారణ వాడకం ద్వారా ఎక్కువ టమటాలు కొని భద్రపరుచుకొనే వస్తువు కాదు. ఆ తరుగుదల వాడకందారుకు శ్రేయస్కరం కాదు.

టమాటా ధరల పెరుగుదల, తరుగుదలల్లో రైతు అవగాహనారాహిత్యం వుందని అంగీకరించి తీరాలి. అలాగే అధికారుల నిర్లక్ష్యం ఎక్కువగా వుందని అంగీకరించక తప్పదు. ఏ పంట పండించే రైతయినా సీజను వారీగా ఎంపిక చేసుకుంటాడు. పక్క రైతు ఏ పంట విత్తితే, తాను కూడా అదే విత్తి, ఎక్కువ దిగుబడి సాధించాలనే ప్రయత్నం చేస్తాడు. అంతకు మించిన అవగాహన సాగుదారుకు వుండదు. ఒక గ్రామంలో, ఒకే పంటను, కూరగాయలను పెక్కుమంది రైతులు పండిస్తే, దాని ధర తగ్గిపోవటం తథ్యం. కూరగాయల పంటల సాగు విస్తీర్ణంలో ఉద్యాన శాఖ లేదా వ్యవసాయ శాఖ వారిదే ఆధిపత్యం. సాగు విస్తీర్ణం పరిధిని నిర్ధారించాల్సింది కూడా వారే! కొన్ని పంటలు విత్తినప్పుడు రైతులకు సబ్సిడీలు అందించే అధికారం కూడా వారి చేతుల్లోనే వుటుంది. విస్తీర్ణం నిర్ధారించే విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఏ కాలంలో ఏ ప్రాంతానికి ఏ కూరగాయలు ఎంత అవసరమవుతుందో నిర్ధారించిన అనంతరమే ఆ రైతులకు అనుమతులిచ్చి, రాయితీలు అందించే విధానం నిర్దిష్టంగా అమలు పరచినప్పుడు హెచ్చుతగ్గులుండవు. అదనపు విస్తీర్ణంలో నిర్ధారిత పంట సాగు అయినపుడు ఆ రైతుకు రాయితీలు చెల్లించటానికి నిధులు లేక ఆ రైతుని నష్టపరచిన సంఘటనలు అనేకం వున్నాయి.

ఏడు మాసాల క్రితం కిలో రూపాయిగా వున్న టమాటా, ఇప్పుడు కిలో 150 రూపాయలను దాటిందనే ప్రచారం జరుగుతోంది. ఇలాంటి ప్రచారాలు కొందరు రైతులకు అత్యాశలు రేపుతాయి. అందరూ అదే పంటను సాగు చేయటానికి సిద్ధపడతారు. 45 రోజుల్లో పంట చేతికొస్తుంది. కర్నూలు జిల్లా పత్తికొండ రైతు దుస్థితి ఎదురవుతుంది. అత్యాశ నష్టాల మూటగా మారుతుంది. ఇలాంటివి జరగకుండా వుండాలంటే రైతుల్లో అవగాహన పెరగాలి. ఏ సీజనులో ఏ కూరగాయలు పండించాలి? ఏ వాతావరణంలో ఏ కూరగాయలు మంచి దిగుబడి నిస్తాయి? అనే ఆలోచన వుండాలి. అంతకన్నా బాధ్యత వహించాల్సింది సంబంధిత అధికారులు. ధర ఎక్కువగా వున్న కూరగాయలను అధిక విస్తీర్ణంలో సాగు చేయటానికి రైతాంగం సిద్ధపడినపుడు వారిని నిరోధించాల్సింది కూడా అధికారులే. అవసరానికి మించి ఉత్పత్తి జరిగితే మంచి ధర రాదని, ప్రభుత్వ సహకారం అందదని రైతులకు నచ్చజెప్ప గలిగినప్పుడు ధరల్లో ఈ హెచ్చుతగ్గులుండవు.

– దాసరి ఆళ్వారస్వామి
అనుభవ పాత్రికేయులు
కుందేరు, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్.



# దశాబ్దాల రైతుల కలలు నిజం చేసేలా లంక భూములకు పట్టాలిస్తున్న సీఎం

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** గోదావరి,కృష్ణా నదుల పరివాహక ప్రాంతాల్లో,అనేక దశాబ్దాలుగా రైతులు సాగు చేసుకుంటున్న 8 జిల్లాల్లోని 9,062 ఎకరాల లంక భూములను, 17,768 మంది లబ్ధిదారులకు పట్టాలివ్వాలని సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం,ఆయా ప్రాంతాల రైతుల కుటుంబాల్లో వెలుగులు నింపాయని, నవరత్నాలు ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్, శ్రీ అంకంరెడ్డి నారాయణమూర్తి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఏడాదికి మూడు పంటలు పండే ఈ భూములు ఎంతో విలువైనవని, అయితే ఇంతవరకు వాటికి పట్టాలు, పాసుబుక్కులు లేకపోవడంతో వ్యవసాయ రుణాలు, ప్రభుత్వ పథకాలు, ఇతర ప్రయోజనాలు ఏవి లభించక, రైతులు ఇప్పటివరకు అష్టకష్టాలు పడుతూ వచ్చారన్నారు. తమ సమస్యను పరిష్కరించాలని రైతులు దశాబ్దాల తరబడి, ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ప్రయోజనం మాత్రం ఈనాటికీ శూన్యమేనని, నాటి నుండి నేటి వరకు రైతులు వాపోతూనే ఉన్నారన్నారు.

లంక భూములు సాగు చేస్తున్న రైతుల సమస్యలపై వైయస్సార్సీపి ప్రభుత్వం దృష్టి సారించి, వీరు సాగు చేసుకుంటున్న భూములకు, ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 17న పట్టాలివ్వనున్నారన్న శుభవార్తను మూర్తి తెలియజేశారు.

కృష్ణాజిల్లాలో 3,570.80 ఎకరాల లంక భూముల్ని 6, 163 మంది లబ్ధిదారులకు, బాపట్ల జిల్లా లోని 1,010.18 ఎకరాలను 1401మందికి, ఎన్టీఆర్మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లాలలో 985.26 ఎకరాలను 1,333 మందికి, కోనసీమ జిల్లాలో 984.41 ఎకరాలను 3,003 మంది లబ్ధిదారులకు, తూర్పుగోదావరి జిల్లాలో 919.90 ఎకరాలను 3,172 మందికి, పశ్చిమగోదావరి జిల్లాలో 836.16 ఎకరాలను 1,181 మందికి, పల్నాడు జిల్లాలో 507.80 ఎకరాలను 1,116 మందికి, గుంటూరు జిల్లాలోని 247.88 ఎకరాల లంక భూములను 399 మంది లబ్ధిదారులకు మొత్తంగా కలిపి 9,062.39 ఎకరాలను 17,768 మంది రైతులకు ఈ నెల 17న పట్టాలివ్వనున్నారని శ్రీ అంకం రెడ్డి తెలియజేశారు.

తమ జీవితకాలంలో పరిష్కారం కాదనుకున్న లంక భూములకు పట్టాలిచ్చే సమస్యను, ఇంత సులభంగా సీఎం జగన్ పరిష్కరిస్తారని కలలో కూడా ఊహించలేదని, ఆయన చేసిన ఈ మేలును మేమెన్నటికీ మరిచిపోలేమని, ఆ ప్రాంతాలకు చెందిన పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన రైతులు కన్నీటి పర్యంతమవుతూ, భావోద్వేగానికి గురైనారని తెలియజేశారు.

దళితులు, బలహీనవర్గాలంటే జగనన్నకు ఎంత అభిమానమో, లంక భూముల సమస్య పరిష్కారంతో అర్థమవు తుందన్నారు. గతంలోని ఏ ప్రభుత్వాలు పట్టించుకోనప్పటికీ, మనసున్న జగనన్న ప్రభుత్వం ముందుకొచ్చి, దశాబ్దాల రైతుల కలలు నిజం చేసేలా, లంక భూములకు పట్టాలివ్వడం రైతులకెంతో సంతోషాన్నిచ్చిందని నారాయణమూర్తి హర్షం వ్యక్తం చేశారు.

# ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో నవశకం...

- ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో నవశకం మొదలైంది
- త్వరలో అంబేద్కర్ విగ్రహాన్ని సీఎం ప్రారంభిస్తారు
- దళితులను అవమానించి, దాడులు చేయించిన నీచ చరిత్ర చంద్రబాబుది
- అంబేద్కర్ పేరు ఉచ్ఛరించే అర్హత చంద్రబాబు, లోకేష్‌కు లేదు
- స్వరాజ్య మైదానంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు పనులను పరిశీలించిన మంత్రులు కొట్టు సత్యనారాయణ, మేరుగు నాగార్జున



విజయవాడ: స్వరాజ్య మైదానంలో అంబేద్కర్ విగ్రహం, స్మృతివనం నిర్మాణ పనులను డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున పరిశీలించారు. ఏపీ చరిత్రలో నూతన శకం నెలకొందని, రూ.420 కోట్లతో విజయవాడ నడిబొడ్డున 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని మంత్రి మేరుగు నాగార్జున చెప్పారు. నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని చెప్పారు. అంబేద్కర్ విగ్రహం, స్మృతివనాన్ని దేశంలోనే ఓ చారిత్రాత్మక ప్రాంతంగా తీర్చిదిద్దాలని సీఎం భావించారని, అందుకు తగ్గట్టుగానే నిర్మాణ పనులు కూడా కొనసాగుతున్నాయని చెప్పారు. త్వరలోనే అంబేద్కర్ విగ్రహాన్ని సీఎం వైయస్ జగన్ ప్రారంభిస్తారని మంత్రి మేరుగు నాగార్జున చెప్పారు.

లోకేష్‌పై మంత్రి మేరుగు నాగార్జున ఫైర్ అయ్యారు. లోకేష్ ఎక్కడైనా ఎమ్మెల్యేగా గెలిచాడా..? అని ప్రశ్నించారు. ఎస్సీ కులంలో ఎవరూ పుట్టకూడదంటూ దళితులను అవమానించేలా చంద్రబాబు మాట్లాడాడని గుర్తుచేశారు. అంబేద్కర్ విగ్రహాన్ని ముళ్లపొదల్లో పెట్టాలని చూశాడని, దళితులను అవమానించి, దాడులు చేయించిన నీచ చరిత్ర చంద్రబాబుదని మండిపడ్డారు. చంద్రబాబుకు, ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు నక్కకు, నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. అంబేద్కర్ పేరు ఉచ్ఛరించే అర్హత కూడా చంద్రబాబు, లోకేష్‌కు లేదన్నారు. ఐదేళ్ల పాలనలో చంద్రబాబు దళితులను మోసం చేశాడని మండిపడ్డారు. తమకు సమవుజ్జీకానీ లోకేష్‌కు తాము సమాధానం చెప్పాల్సిన అవసరం లేదన్నారు.

అనంతరం డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ.. భారతదేశంలోనే ఒక పర్యాటక కేంద్రంగా అంబేద్కర్ విగ్రహాన్ని తీర్చిదిద్దుతున్నామన్నారు. అంబేద్కర్ జీవిత చరిత్రను తెలియజేసేలా స్మృతివనం ఉంటుందని వివరించారు. అంబేద్కర్ భావజాలాన్ని ఆకళింపు చేసుకున్న వ్యక్తి సీఎం వైయస్ జగన్ అని, దేశానికి ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నారని చెప్పారు. విజయవాడ నడిబొడ్డున అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తుండటం చారిత్రాత్మకమైన నిర్ణయం అన్నారు.

# ఆరోగ్య శ్రీ పై అవగాహన

- డిసెంబర్ 1నుండి ఎఎన్ ఎంలు ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య శ్రీ పై అవగాహన కల్పించాలి
- ఆరోగ్యశ్రీ సిఇఓ డాక్టర్ వెంకటేశ్వర్

**రాజధాని వార్తలు,** మంగళగిరి: ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు జగనన్న ఆరోగ్య సురక్ష – 2.0 జనవరి 1నుండి జరపాలని, అందుకు గాను డిసెంబర్ 1 నుండి ఎఎన్ ఎంలు ఇంటింటికీ వెళ్లి ఆరోగ్యశ్రీ బ్రోచర్లను అందజేయాలని వైఎస్సార్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సీఈఓ డాక్టర్ వెంకటేశ్వర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులు, ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయ అధికారులను ఆదేశించారు.



మంగళగిరి లోని ఆరోగ్య శ్రీ కార్యాలయం నుండి శనివారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 26 జిల్లాల ఎఎన్ఎంల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోగ్యశ్రీ బ్రోచర్ ను అందించటంతో సరిపెట్టకూడదని, అందులోని ప్రతి విషయాన్నీ ప్రజలకు వివరించాలన్నారు. ఆరోగ్యశ్రీ పథకం యొక్క లక్ష్యాల్ని , ప్రయోజనాల్ని సవివరంగా తెలియజేయటం తో పాటు ఆరోగ్యశ్రీ యాప్ ను ప్రతి కుటంబంలో కనీసం ఒక్కరి ఫోన్ లో ఐనా ఇన్స్టాల్ చేసి, లాగిన్ చేయించి, ఆరోగ్యశ్రీ యాప్ లో ఉన్న ప్రతి ఆప్షన్ ను వివరించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో డాక్టర్ వై ఎస్ ఆర్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి కల్పనలో...

స్థానిక యువతకి ఉపాధి కల్పనలో రాష్ట్రంలోని సూక్ష్మ, మధ్య, చిన్నతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) రికార్డులు సృష్టిస్తున్నాయి. 2023–24 ఆర్థిక సంవత్సరంలో ఎంఎస్ఎంఈల ద్వారా కనీసం 7.50 లక్షల మందికి ఉపాధి కల్పించాలని నిర్దేశించుకోగా కేవలం ఐదు నెలల్లోనే లక్ష్యానికి చేరువ కాగలిగిందని 'ఉద్యం' గణాంకాలు వెల్లడించాయి. దేవరపల్లి అగ్గిరామయ్య

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు-NRI - USA






# తెలంగాణ ఎన్నికల రణరంగం

● కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్



**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:**
తెలంగాణ ఎన్నికల పోరు కాంగ్రెస్ వర్సస్ బీఆర్ఎస్ మధ్య నువ్వా నేనా అన్నట్లుగా పోటీ కనిపిస్తోంది. కాంగ్రెస్ కు అనుకూల వాతావరణం ఉన్నట్లు అంచనాలు పెరుగుతున్నాయి. 80 సీట్లు ఖాయమని కాంగ్రెస్ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ సమయంలో గెలుపు తమదే అని చెబుతూనే.. కేసీఆర్ ప్రచారం చివరి నిమిషంలో కొత్త అస్త్రాలు బయటకు తీస్తున్నారు. ఎమోషనల్ గా మాట్లాడుతున్నారు. సెంటిమెంట్ పండిస్తున్నారు.

కేసీఆర్ కొత్త అస్త్రాలు పోలింగ్ కు కేవలం 24 గంటలే సమయం ఉంది. తాజాగా సీఎం కేసీఆర్ ప్రసంగంలో మార్పు కనిపిస్తోంది. తెలంగాణలో నాటి కష్టాలను గుర్తు చేస్తున్నారు. తాను తెలంగాణ కోసం చేసిన పోరాటం ప్రజల సమక్షంలో మననం చేసుకుంటున్నారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో భయంకర పరిస్థితులు ఎదుర్కొన్నామంటూ వివరించే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణ తెచ్చిన కీర్తి కంటే తనకు ఏం కావాలని ప్రశ్నించారు. తన వయసు 70 ఏళ్లు అని..రెండు సార్లు ప్రజలు తనకు సీఎంగా అవకాశం ఇచ్చారంటూ చెప్పుకొచ్చారు. ఏ తెలుగు సీఎంకు దక్కని గౌరవం తనకు దక్కిందన్నారు. తనకు పదవుల పైన ఆశలు లేవని..అయితే, తెలంగాణ వంద శాతం అక్షరాస్యత.

పేదరికం లేని రాష్ట్రంగా నిలబెట్టాలనేది తన లక్ష్యమని చెబుతూ ఉద్వేగానికి లోనయ్యారు. కాగా, ఆదివారం రైతు బంధుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ఎన్నికల కమిషన్ ఉదయానికి మనస్సు మార్చుకొంది బ్రేక్ చెప్పింది.

# గైడ్ లైన్స్ పాటించని బ్యాంకులపై ఆర్బీఐ కొరడ




**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:**
రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (Reserve Bank of India) మూడు బ్యాంకులపై కొరడా ఝుళిపించింది. మార్గదర్శకాలను ఉల్లంఘించాయనే కారణంతో కోట్ల రూపాయల మేర జరిమానా విధించింది. లావాదేవీలు, ఆర్థిక కార్యకలాపాల విషయంలో బ్యాంకింగ్ రెగ్యులేటరీ రూపొందించిన నియమాలను అనుసరించకపోవడం వల్ల పెనాల్టీ విధించినట్లు వివరించింది.

సిటీ బ్యాంక్ , బ్యాంక్ ఆఫ్ బరోడా , ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ . వేర్వేరు కారణాలతో ఈ మూడు బ్యాంకులకు వాత పెట్టింది ఆర్బీఐ. 10.34 కోట్ల రూపాయల మేర జరిమానా విధించింది.

అత్యధిక జరిమానాను సిటీ బ్యాంక్ ఎదుర్కొంది. అయిదు కోట్ల రూపాయల పెనాల్టీని చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ ఫండ్ స్కీమ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ ఔట్ సోర్సింగ్‌పై బ్యాంకింగ్ రెగ్యులేటరీ ప్రవర్తనా నియమావళికి గైడ్‌లైన్స్‌ను పాటించకపోవడం వల్ల సిటీబ్యాంక్‌పై చర్యలు తీసుకున్నట్లు ఆర్బీఐ వివరించింది.

బ్యాంక్ ఆఫ్ బరోడాపై విధించిన జరిమానా మొత్తం 4.34 కోట్ల రూపాయలు. కొన్ని నిర్దుష్ట ప్రాజెక్టులకు మంజూరు చేయడానికి ఆర్బీఐ అందుబాటులోకి తీసుకొచ్చిన రుణాలకు బదులుగా టర్మ్ లోన్‌ను మంజూరు చేయడం.. పెనాల్టీకి దారి తీసింది. నిర్దేశిత గడువులోగా సీనియర్ సిటిజన్ కేటగిరీ కింద కొన్ని డిపాజిట్లపై వడ్డీ రేటును బ్యాంక్ ఆఫ్ బరోడా చెల్లించకపోవడం పట్ల ఆర్బీఐ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్‌పై కోటి రూపాయల జరిమానా పడింది. రెండు కార్పొరేట్ సంస్థలకు టర్మ్ లోన్‌లను పొడిగించే సమయంలో బ్యాంకింగ్ రెగ్యులేటరీ నిబంధనలను ఐఓబీ ఉల్లంఘించింది. నిర్దుష్ట ప్రాజెక్టుల కోసం అంచనా వ్యయం కంటే అధికంగా రుణాలను మంజూరు చేసిన కారణంగా పెనాల్టీ విధించినట్లు ఆర్బీఐ తెలిపింది.

# కాకినాడలో యువ వైద్యుడి ఆత్మహత్యకు జగన్ దే బాధ్యత

- వైసీపీ నేతల భూ దాహనికి ఇంకెంతమంది బలికావాలి?
- వైద్యుడి తల్లికి వైసీపీ గూండాల బెదిరింపులు దుర్మార్గం
- కె. అచ్చెన్నాయుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు

రాజన్య రాజ్యంలో ధర్మం నాలుగు పాదాల మీద నడుస్తున్నట్టు గొప్పలు చెప్పే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కాకినాడలో యువ వైద్యుడు ఆత్మహత్యపై ఏం సమాధానం చెప్తారు? డాక్టర్ శివ కిరణ్ చౌదరి ఆత్మహత్యకు ముఖ్యమంత్రి జగన్ రెడ్డిదే బాధ్యత. భూ కబ్జాలు చేయడం, దోచుకుని దాచుకోవడంలో జగన్మోహన్ రెడ్డిని ఆదర్శంగా తీసుకుంటున్న వైసీపీ నేతలు ఎంతకైనా బరితెగిస్తున్నారు. శివ కిరణ్ నుంచి భూమి కొనుగోలు చేసిన మాజీ మంత్రి కన్నబాబు సోదరుడు కల్యాణ్ కృష్ణ, అనుచరుడు పెదబాబు, పీఏ బాలాజీ సకాలంలో డబ్బులు తిరిగి చెల్లించలేదు.
డబ్బులు ఇవ్వండి లేక దస్తావేజులులైనా తిరిగి ఇమ్మని ప్రాధేయపడిన వైద్యుడిపై అధికారమదంతో బెదిరింపులకు పాల్పడటం జగన్ రెడ్డి నియంతపాలనలోనే సాధ్యమవుతోంది. వైసీపీ నేతల వేధింపులు తట్టుకోలేక కిరణ్ మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పైగా తన కుమారుడి ఆత్మహత్యకు కారణమైన వారిపై ఫిర్యాదు చేసిన శివ కిరణ్ తల్లిపై వైసీపీ నేతలు ఒత్తిడి తీసుకురావడం దుర్మార్గం. వైసీపీ నేతల భూ దాహానికి ఇంకెంతమంది బలికావాలి? జరిగిన ఘటనపై ముఖ్యమంత్రి జగన్ రెడ్డి , మాజీ మంత్రి కన్నబాబు స్పందించాలి. భూ లావాదేవీలపై సమగ్ర విచారణ జరిగించాలి. కన్నబాబు సోదరుడు, అనుచరులపై కఠిన చర్యలు తీసుకోవాలి - కింజరాపు అచ్చెన్నాయుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు

Buy 2 bedroom 2 bath apartment in Mangalagiri at just INR 35 lakhs. call for more information - 9440662699

# తెలంగాణ ఎన్నికల్లో సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్ శిరీష




కొల్లాపూర్‌లో ఎన్నికల అధికారి కుమార్ దీపక్‌కు నామినేషన్ అందజేస్తున్న శిరీష, మద్దతుదారులు

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:**
రాజకీయాలను ధనం శాసిస్తున్న వేళ ఒక 25 ఏళ్ల పేద యువతి శిరీష నామినేషన్లు దాఖలు చేసి హేమాహేమీలను ఢీకొట్టడం తెలంగాణ ఎన్నికల్లో సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్ గా నిలిచింది.

● ఆమె చేసిన బర్రెల (గేదెల) వీడియోలో ఎంత చదివినా మార్కుల మెమోలు వస్తాయి గాని, జాబ్ నోటిఫికేషన్లు రావడం లేదు. అందుకే మా అమ్మను అడిగి నాలుగు బర్రెలు కొనుక్కున్నా...వీటితోనే కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉన్నా అంటూ శిరీష పెట్టిన 30 సెకన్ల వీడియో తెలంగాణలోని నిరుద్యోగ యువతకు కనెక్ట్ అయ్యి (బర్రెలక్క) బాగా వైరల్ అయ్యింది. దీంతో ఆమెపై అధికార పార్టీ కక్ష్య సాధింపుకు పాల్పడింది. ఎంతగా అంటే నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలో స్వతంత్ర్య అభ్యర్థిగా అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ వేసేంతగా.

ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతోందని ఆమెపై ఐపీసీ లోని 505 (2) సెక్షన్ ప్రకారం కేసు నమోదు చేశారు. దీంతో పోలీసులు అదుపులోకి తీసుకొని ఆడపిల్లను అనికూడా చూడకుండా తీవ్రంగా కొట్టారని ఆమె కన్నీటి పర్యంతమైంది.

తన అత్తవద్ద మరికొంతమంది ఫ్రెండ్స్ వద్ద రూ. 5000 అప్పుతీసుకొని నామినేషన్ వేశానని చెప్పిన ఆమె తన అకౌంట్లో రూ.1,500, చేతిలో రూ.5000 ఉన్నాయని ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్ లో శిరీష తెలిపింది. నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం మరికల్ గ్రామానికి చెందిన శిరీష తాను సమర్పించిన ఎన్నికల అఫిడవిట్‌లో డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నుంచి బీకాం పూర్తి చేసినట్లుగా పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధం అయ్యాయని, గ్రూప్ ఉద్యోగాలకు కూడా దరఖాస్తు చేసుకున్నానని చెప్పారు. ఎన్నికల సంఘం కేటాయించిన విజిల్ గుర్తుపై ఆమె పోటీ చేస్తున్నారు. ఇన్‌స్టాగ్రాంలో ఈమెకు 5.73 లక్షల మంది, ఫేస్‌బుక్‌లో 1.07 లక్షలమంది ఫాలోవర్లు, యూట్యూబ్‌లో 1.59 లక్షల మంది సబ్‌స్క్రైబర్లు, ఉన్నారు. నగదు మినహా, తనకు ఆస్తులు, వాహనాలు ఏమీ లేవని, అప్పులు కూడా లేవని రాశారు. తనకు ఆస్తులు, వాహనాలు ఏమీ లేవని, అప్పులు కూడా లేవని రాశారు.

బీరం హర్షవర్ధన్ రెడ్డి (కాంగ్రెస్), జూపల్లి క్రిష్టారావు (బీఆర్ఎస్) అల్లేని సుధాకర్ రావు (బీజేపీ) ఆమెకు ప్రధాన ప్రత్యర్థులుగా ఉన్నారు. ప్రస్తుతం కోట్లు ఖర్చుచేసినా రాని ప్రచారం ఆమెకు ఉచితంగా వస్తోంది, యూట్యూబ్ ఛానెళ్లు, వార్త ఛానెల్స్ ఆమెను ఇంటర్వ్యూలు చేసేందుకు క్యూ కడుతున్నాయి. దీనికి తోడు సామాజిక ఉద్యమకారులు కూడా ఆమెకు మద్దతుగా నిలుస్తున్నారు. నామినేషన్ వేశాను గాని ప్రచార ఖర్చుకు డబ్బులు లేవని ఏడుస్తూ చేసిన వీడియోకి బాగా రెస్పాన్స్ వచ్చింది. తెలంగాణా నుంచే కాకుండా ఆంధ్ర నుంచి కూడా విరాళాలు వచ్చాయి. ఇప్పుడు తన దనదగ్గర ప్రచారం కోసం వచ్చిన వాహనాలు సిట్టింగ్ ఎమ్మెల్యేల దగ్గర కూడా లేవని శిరీష చెబుతున్నారు.

**మేనిఫెస్టోలోని అంశాలు..**

- ఉద్యోగ నోటిఫికేషన్లు సకాలంలో విడుదల చేసేందుకు పోరాటం
- పేదల ఇళ్ల నిర్మాణానికి కృషి
- నిరుద్యోగ భృతి కల్పించడం
- ప్రతి గ్రామానికి రోడ్ల నిర్మాణం
- ఉచిత విద్య, వైద్యం, నిరుద్యోగులకు ప్రత్యేక కోర్సులుప్రవేశపెట్టేవిధంగా చేస్తానని ఆమె మేనిఫెస్టోలో పేర్కొన్నారు.

నామినేషన్ వేసిన రోజు ఏమీ గొడవలు లేవని, తర్వాతి నుంచి బెదిరింపులు ఎక్కువయ్యాయని, తనకు తన కుటుంబానికి అధికార పార్టీ నుంచి ప్రాణహాని ఉందన్నారు. నాలుగు రోజుల క్రితం తన తమ్ముడిపై దాడి జరిగిందన్నారు. బంతి ఎంత బలంగా వేసి కొడితే అంతే బలంగా పైకి లేస్తుంది. అలాగే బెదిరింపులు, దాడులు పెరిగిన కొద్దీ ప్రజలకు ఆమెపై సింపతీ పెరుగుతుంది. దాంతో వారి విజయావకాశాలు కూడా పెరిగినట్టే కదా... ఆమె గెలవాలని సామాన్య మధ్యతరగతి, పేదవర్గాలు కోరుకుంటున్నాయి. ఆమె గెలిస్తే రానున్న రోజుల్లో మరికొద్ది మంది ఆమెను అనుసరిస్తూ ధన రహిత రాజకీయాలతో ప్రజాస్వామ్యానికి పట్టం కడతారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



Day-210: రాజోలు, పి. గన్నవరం, అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గాలలో నారా లోకేష్ యువగళం...
Day-210: రాజోలు, పి. గన్నవరం, అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గాలలో యువగళం సారధి నారా లోకేష్...



S RICE TRADERS
Vijayawada
9849741984

# RAJADHNI CLASSFIED Ad. Call
9440662699, www.rajadhanivartalu.com

- విట్ యూనివర్సిటీ, ఏపీ
ఐనవోలు
0863-2370444

- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్ , మంగళగిరి 08645-230101

- ఎయిమ్స్ హాస్పిటల్
మంగళగిరి
94930657

- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ
నీరుకొండ
0863-2429299

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ,
గుంటూరు
0863-2119726

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ
స్పెషాలిటీ హాస్పటల్
డా.యంఎ. రెహమాన్
విజయవాడ
0866-2475087

- చింతలూరు ఆయుర్వేదం
డాక్టర్ డి.విశ్వనాథ్
9032990138

- డా. రహీమ్ బాషా
హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
మందడం
87902 27564

- శాస్త్రి బామ్ ఆయిర్
మంగళగిరి
7999959999

- రవికాంత్
ఐటీ కన్సల్టింగ్
9908188454

- వీడియో షూటింగ్
హరీష్
9666643567

- యాన్ఆర్ఐ ఇన్సూరెన్స్
నవీన్
6305479394

- గాలిసా రియల్ ఎస్టేట్
అమరావతి
7288851163

- మధు గ్రాఫిక్స్ డిజైనర్
హైదరాబాద్
6303728907

- ఈకామర్స్ కన్సల్టింగ్
నవీన్
9008640610

- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్
అసోసియేషన్
9394139239
8143444459

- ఎల్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్
మంగళగిరి
0866-2466675

- ఐవిస్ ఇ-సర్వీలియన్సు
కంపెనీ
మంగళగిరి
040-40038590

- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్
తాడేపల్లి
8004252422

- చైతన్య జి.జి బ్యాంక్
రాయపూడి
గుంటూరు జిల్లా
08645-244266

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల
పరస్పర సహాయ సహకార
గృహనిర్మాణ సంఘం
0866-2452129

- ఏపీ యన్ ఆర్ టి హెల్ప్ లైన్
తాడేపల్లి
0863-2340678

- యూ యస్ ఎ
స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్
001-2489965595

- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్
మంగళగిరి
9959308664

- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్
మంగళగిరి
08645-234002

- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు
మంగళగిరి
789998999

- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి
దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి
సంఘం లిమిటెడ్
08645-275239

- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్
మంగళగిరి
994860855

- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్
7793903754
digitalexponents.in

- నాని స్వీట్స్
మంగళగిరి
8374220220
9989229799

- అయ్యూబ్ బిర్యానీ హౌస్
ఇబ్రహీంపట్నం
9502727306

- ఇమ్మానుయేల్ చర్చ్
ఐనవోలు
9866777439

- రామయ్య చారిటబుల్ ట్రస్ట్
ప్రెసిడెంట్ చి.రమేష్
మంగళగిరి
0863-999999

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్)
ఫోన్: 9100669324

- జానీ మ్యారేజ్ లింక్స్
విజయవాడ
985394613

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం
0891-2763332

- జ్ఞాననందం
ఐనవోలు చర్చ్
8790878542

- Centuriaon University
Rollavaka , AP
9840015963

- NOVOTEL
VIJAYAWADA
0866-6688999

- Crystal Constructions
GAted Community, NRI Hospital Road, Srinivasam Apartment,
Mangalagiri
9440662699

- అరవింద స్కూల్
వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్
మంగళగిరి
08645-246878

- SPRITS Colleges
Kadapa
9848664650

- Sri Venkateswara panbrokers
Guntur
0863-2228628

- Bismilla Biryani Point
Tadepalli
6300096288

- VIVA School
Nambur
0866 668 8999

- K. Satyanarayana Murthy
Advocate
High Court of AP
9849332679

- Adarsha Educational Society
Visakhapatnam
0891-287 4605

- Sri Sivanath Ayurvedic Clinic
Vijayawada
09440 162256

- Khaleel Bhai Family Restaurent
Guntur
855087555

- Hotel Ilapuram
Vijayawada
0866-2575251

- IVY Overseas
Vijayawada
73375 55680

- AICA Events
9133133688

- Lemontree Premier
Vijayawada
0866-6919999

- Manipal Hospitals
Vijayawada
0866-2469700

- Christian Rights Protection Service of India
Vijayawada
79897 88645

- REDEFINE HR
CHENNAI
9440 63553

- Eurekha Child
An AID India Initiative
Chennai
89398 20480

- Rushad Opticals
Mangalagiri
99667 87654

- Madeena Trading Company
Vijayawada
9000628426

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237;
Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan